మొండిచెయ్యికి ఓటేస్తే ఆగమే

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


గద్వాల పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్: కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే నట్టేటా ముంచేస్తారని మొండిచెయ్యికి ఓటేస్తే ఆగమవడం ఖాయమని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గద్వాల పట్టణంలోని పలువార్డుల లో విస్తృతంగా పర్యటించారు. ప్రచార కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో గద్వాల పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పట్టణాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరై ప్రతికాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి సీఎం కేసీఆర్ మహిళలకు రూ.400లకే గ్యాస్‌సిలిండర్, సౌభాగ్యలక్ష్మి కింద నెలకు రూ.3వేలు, ప్రతిఒక్కరికి కేసీఆర్ బీమా, ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల ఆస్పత్రుల్లో రూ.15 లక్షల వరకు వైద్యసదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నీతినిజాయితీకి పెట్టిందిపేరు..

అర్యవైశ్యులు ఒకసారి మాటిచ్చారంటే వెనక్కితీసుకోరని, నీతినిజాయితీకి పెట్టింది పేరని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కమిటీ హాల్లో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో బండ్ల పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్యసంఘం సంక్షేమ, వారి అభివృద్ధికి తనవంతు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటానన్నారు.

చర్చిలో ప్రార్థనలు..

అన్ని మతాలకు సమానగౌరవం ఇస్తూ ముందుకెళ్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఆమె అంబేద్కర్ నగర్‌లోని చర్చిలో ప్రార్థన చేశారు.

దివ్యాంగులకు అండగా..

రాష్ట్రం ఏర్పడిన తరువాత దివ్యాంగుల సంక్షేమం గురించి వారి అభివృద్ధి గురించి ఆలోచన చేసి వారికోసం పథకాలు అమలు చేస్తున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో దివ్యాంగుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు..

పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమాభివృద్ధి పథకాలకు ఆకర్షితులై గద్వాల పట్టణం, గట్టు, ధరూరు, మల్దకల్, గద్వాల మండలాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గద్వాల మండలం పుటాన్‌పల్లి వీరాపురం, బస్రచెరువు, శివపురం, అనంతపురం గ్రామాల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. మళ్లీ కాంగ్రెస్ మాయమాటలు నమ్మితే మనకు కష్టాలేనని, పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమాభివృద్ధి పథకాలు వివరించారు. పదేళ్లుగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను, ఇక్కడ తనను గెలిపించాలని, 30న కారుగుర్తుకు ఓటేయ్యాలని ప్రజలను కోరారు. ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సుభాన్, చిన్నయ్య పాల్గొన్నారు.


మహిళలకు సంక్షేమపథకాలు వివరిస్తూ ఓటడుగుతున్న బండ్ల


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన దివ్యాంగులు

జోరుగా ప్రచారం..

- కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురం, కేటీదొడ్డి, వివిధ గ్రామాల్లోని ఇంటింటి బీఆర్‌ఎస్ నాయకులు గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు.
- మల్దకల్ మండలంలోని అమరవాయి, బిజ్వారం, కుర్తిరావల్‌చెర్వు గ్రామాలలో బీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎంపీపీ రాజారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు పటేల్ ప్రబాకర్‌రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- గట్టు మండలంలోని బల్గెర, ఆరగిద్ద, గట్టు, చాగదోణలో ఎంపీపీ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- కేటీదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల్లో ఆయా పార్టీల శ్రేణులు ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమడుతూ, అవినీతి కుటుంబ పాలన సాగిస్తున్న నియంతృత్వ కేసీఆర్ దొరల పాలనను తరిమికొట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజవర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.
- కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడి సతీమణి భువనేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్దకల్ మండలంలోని పెద్దొడ్డి, మల్దకల్, సద్దలోనిపల్లి, అమరవాయి, తాటికుంట, ఎల్కూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- గద్వాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితకు ఓటు వేసి గెలిపించాలని మాచర్ల మాజీ సర్పంచ్ వరలక్ష్మి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మాచర్లలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.
- అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. అయిజలోని సీఐటీయూ కార్యాలయంలో హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈశ్వర్, రాముడు, తిరుమలేష్, మద్దిలేటి, పరుశురాముడు, వీరేష్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం

మానవపాడు: జాతీయ రహదారి-44పై జల్లాపురం శివారులో లారీ బోల్తా పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... తమిళనాడుకు చెందిన మురుగాన్ (లారీ డ్రైవర్) పంజాబ్ రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రానికి పత్తి లోడ్‌తో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్నాడు. జల్లాపురం శివారు ప్రాంతంలో అదుపు తప్పి లారీబోల్తా పడింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

FORMAT C-1

(for Candidate to publish in Newspapers & TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **BANDLA KRISHNA MOHAN REDDY H.No: 12-18/A, Pathageri, bureddypalli village, dharoor mandal, jogulamba gadwal district.** Name of political party: **BRS (BHARAT RASHTRA SAMITHI)** Name of Election : **General elections to the Telangana legislative assembly - 2023,** Name of Constituency: **79-GADWAL**

I **BANDLA KRISHNA MOHAN REDDY** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Addl.JFCM Gadwal	Crime No: 363/2018 PS Gadwal Town	-PENDING-	U/s 123(1)of R.P.Act and 171-E-IPC Allegation of Corrupt practices & electoral offence & Punishment for bribery.
2.	A.P Hon'ble J.F.C.M - Cum Prohibition & Excise Court, Kurnool	Crime No.6/2014 PS II Town, Kurnool	-PENDING-	U/s 420,406,468,471 of IPC. Allegation of Cheating & thereby dishonestly inducing delivery of property, criminal breach of trust. Forgery for the purpose of cheating & using a genuine forged document which is known to be forged.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) Punishment Imposed	Maximum Punishment Imposed
-NA-	-NA-	-NA-	-NA-

I BANDLA KRISHNA MOHAN REDDY, BHARAT RASHTRA SAMITHI — Sd/- **T. MANOHAR,** Advocate, GADWAL

FORMAT C-1

(for Candidate to publish in Newspapers & TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

I, SA SAMPATH KUMAR Son of S ANAND RAO, Aged 51 years, resident of **H.No: 91-6-20/3/A, Station Road, Mahabubnagar Town & Mandal & District - 509001, Telangana,** a Candidate at the above election, do hereby solemnly affirm and state on oath as under:-

(1) I am a candidate set up by- **CONGRESS PARTY**
(Name of the political party)/ Am contesting as an Independent Candidate.
(Strike out whichever is not applicable)

(2) My name is enrolled in **80-ALAMPUR CONSTITUENCY OF TELANGANA STATE** (Name of the constituency and the state), at Serial No.206. in Part No.123 **I, S A SAMPATH KUMAR Son of S ANAND RAO,** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Name of the PS	Cr No.	Sec of Law	Stage of the case
1.	Ieeja	74/2018	341, 188, r/w 34 IPC	The Case unser P.T Vide CC.No. CC 1375/2019
2.	Ieeja	229/2018	171-C r/w 171-E, 171B(ii), 171(iii) r/w 171 & 188 IPC and Section 123 of R.P Act 1951	The Case unser P.T Vide CC.No. CC 360/2019
3.	Shanthinagar	Cr.No. 37/2017	188 IPC, Scc, 126 of Representation of Peoples Act, 1951. On 07.03.2017	Case was Aqutal on: 05.05.2021
4.	Undavelly PS	13/2020	u/s 341, 143, 188 IPC on 06.02.2020	The Case is Aqutal on 26.12.2021 CC No. 160/2021

SA SAMPATH KUMAR Contestant Congress Party, Alampur

కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమానికి పెద్దపీట

• కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్


మహిళలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్

రాజోళి/మానవపాడు: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మిళ్ల, ముండ్లదిన్నె, పెద్ద తాండ్రపాడు గ్రామాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో పేదల కోసం ప్రత్యేకమని, తాము అధికారంలోకి రాగానే పేదల బతుకులు మారతాయన్నారు. ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ విద్యావంతుడు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి సంపత్‌కుమార్ అని, అలాంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపిస్తే, ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపిస్తారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నాయకుడిగా ప్రజల్లో ఉంటూ, నిత్యం రైతులు, ప్రజల సమస్యలపై పోరాటం చేసే సంపత్‌కుమార్‌కు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుగుణ మ్మ, ఆర్‌డీఎస్ మాజీ చైర్మన్ సీతారామి రెడ్డి, పెద్దింటి నాగేష్, సోమలింగ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్‌కుమార్ భార్య మహాలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉండవెల్లి మండలంలోని కంచుపాడు, చిన్న ఆముదాలపాడులో సంపత్‌కుమార్ సతీమణి ప్రచారం చేశారు.

అయిజ: అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని ఏఐసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని వెంకటాపురంలో ఏఐసీసీ కార్యదర్శి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. అలంపూర్ నియోజకవర్గంలో అహంకారానికి, ఆత్మ గౌరవానికి ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు. అలంపూర్ నియోజకవర్గం సంక్షేమంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.

అలంపూర్‌లో ఎన్నికలు భిన్నం

అయిజ: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అలంపూర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఎన్నిక రాష్ట్రంలోనే భిన్నంగా మారిందని మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అలంపూర్ నియోజకవర్గంలో అధర్మానికి, నియంతృత్వానికి, నిరంకుశత్వానికి, పెత్తందారితనానికి వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాటం జరుగుతున్నదన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో పెత్తందారులు వారి అనుచరులను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకొని తుంగభద్ర నది వనరులను కొల్లగొట్టుకునే విధంగా అక్రమ మార్గాల్లో ఇసుక, వైన్, కల్లు తదితర వాటి ద్వారా అక్రమంగా ధనార్జన చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఇప్పుడు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతుందన్నారు. ప్రజలు హస్తంగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగింది. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ తనయుడు గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్‌ప్రజ్ఞ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

తుంగభద్ర నది ఒడ్డున వెలిసిన గంగా భవానీ మాత ఆలయంలో ఎమ్మెల్యే అబ్రహం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

శాంతినగర్: వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్ కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు పార్టీలో చేరగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వికలాంగుల సంఘం అధ్యక్షుడు నరసింహ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటిక్యాల మండలం సాతర్ల, వడ్డేపల్లి మండలం కోయిల్‌దిన్నె, ఉండవెల్లి మండలం ప్రాగటూరు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.


మాట్లాడుతున్న మంద జగన్నాథం


కూలీలతో మాట్లాడుతున్న మహాలక్ష్మి


ముండ్లదిన్నెలో మాట్లాడుతున్న సంపత్ కుమార్

ప్రజలకష్టాలు తీర్చేది కాంగ్రెస్ పార్టీ


గద్వాల పట్టణంలో ఓటడుగుతున్న సరిత

గద్వాల రూరల్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురయ్యారని, ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. ఆదివారం ఆమె గద్వాల పట్టణంలోని వార్డులలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. అనంతరం గద్వాల పట్టణంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ముస్లింల సంక్షేమం కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈనెల 30న హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం రాత్రి మల్దకల్ మండలం పాల్వాయి, అమరవాయిలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మధుసూదన్‌బాబు, శంకర్, ఆనంద్, బండారి భాస్కర్, రాంలింగేశ్వర్‌కాష్మీ, అల్వాల్‌రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రియాంకగాంధీ సభకు ఏర్పాట్లు..

ఈ నెల 27న సోమవారం గద్వాల పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ పాల్గొననున్నారు. సభకు సంబంధించి ఏర్పాట్లను ఎన్నికల ఇన్‌చార్జ్ కర్ణాటక నాయకుడు బోసురాజు, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షించారు.

బీజేపీని గెలిపించండి : డీకే అరుణ


గద్వాలలో ప్రచారం నిర్వహిస్తున్న అరుణ

గద్వాల రూరల్: దేశంలోని అన్ని వర్గాల ప్రజల భద్రతా, రక్షణ, సంక్షేమాభివృద్ధి కో సం కృషి చేస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపర్చి బీజేపీకి ఓటేసి బోయశివారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జా తీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నా రు. ఆదివారం రాత్రి ఆమె గద్వాల పట్టణంలోని 33, 34వార్డులలో ప్రచారం నిర్వహించారు. బీజేపీని గెలిపిస్తే గద్వాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, నిరుపేదలకు అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి కూడా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వ్యక్తేనని ప్రజలకు వివరించారు. ఇద్దరు ఎవరు గెలిచినా మళ్లీ బీఆర్‌ఎస్ గూటికే చేరుకుంటారు కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండి బీజేపీ గుర్తు కమలం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి బోయ శివారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బండల వెంకట్రాములు, కౌన్సిలర్లు బండల పద్మ, పాండు, నాయకులు నర్సింహులు, జయశ్రీ, చిత్తారికిరణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

– ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి


కొండేరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ చల్లా

ఎర్రవల్లిచౌరస్తా: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని శాసనమండలి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రవల్లి మండలంలోని వల్లూరు, కొండేరు, ఎర్రవల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా, గిట్టుబాటు ధర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహ, పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, జెడ్పీటీసీ హనుమంతురెడ్డి, కిశోర్, రవిప్రకాష్, నారాయణ ఉన్నారు.

కారుకు ఓటేయ్యండి.. కరెంటును కొనసాగిద్దాం

ఉండవెల్లి: మండలంలోని మారమునగాల-1,2 , ప్రాగటూరు, శేరుపల్లె గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు ఇంటింటా ప్రచారం ని ర్వహించారు. చేనేత మగ్గంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కూర్చొని పరిశీలించి కారుకు ఓటేయ్యాలని చేనేత కారులకు తెలిపారు. శేరుపల్లె, మారమునగాల-1,2, బైరాపురం, బస్వాపురం, చిన్న ఆముదాలపాడులో బీఆర్‌ఎస్ నా యకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మద్యం పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు


నిందితులతో ఎక్సైజ్ అధికారులు

అయిజ: మండలంలోని కుటుకనూరులో ఎక్సైజ్ పో లీసులు శనివారం రాత్రి రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు మద్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. వారినుంచి రూ. 31 వేల విలువచేసే 3 కాటన్ల కర్ణాటక లిక్కర్, రూ.50 వేల విలువ చేసే రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా తల్మారికి చెందిన ఈశ్వరప్ప, ఇర్ఫాన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ గోపాల్ తెలిపారు.

రాజోళి: మండలంలో మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలో పలుచోట్ల మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. మాన్‌దొడ్డిలో కాటన్, ననసూర్‌లో బైక్‌లపై తరలిస్తున్న రెండు కాటన్ల మద్యాన్ని పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

నేడు ధ్యాన శిక్షణ

అయిజ: స్వామి వివేకానంద పరిమిడ్ ధ్యాన శిక్షణ కేంద్రం వారు సోమవారం పట్టణంలోని అంబభవానీ ఆలయంలో ఉచితంగా ప్రజలకు ధ్యానంపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయుర్వేద వైద్యులు దేవేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


నివాళులర్పిస్తున్న నాయకులు

గద్వాల అర్బన్/అయిజ: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాట్లాడారు. కార్యక్రమంలో స్వేరో జిల్లా అధ్యక్షుడు వేమన ఉన్నారు.

అయిజ: పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.